www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 14, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 271 | పేజీలు: 08 | వె ల:

## స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సూచన

### నేడు నల్గొండ, రేపు సూర్యాపేట జిల్లాల్లో పర్యటన



హైదరాబాద్, జులై 13 (వార్త వేదిక సూర్య): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సూచించారు. బీజేపీ సిద్ధాంతాలు, మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఆదివారం బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో రాంచందర్‌రావును ఆయన నివాసంలో శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. కాగా, ఆయన సోమవారం నుంచి రెండు రోజులపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నల్గొండలో వివిధ సంఘాలు, న్యాయవాదులు, వైద్యులతో, అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారు.

# కోట శ్రీనివాసరావు ఇక లేరు!

- అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న విలక్షణ నటుడు
- 4 దశాబ్దాల సినీ ప్రయాణం.. 750కి పైగా చిత్రాల్లో నటన
- కడసారి చూపునకు తరలివచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు
- ఆయన పార్థివ దేహాన్ని చూసి కన్నీటిపర్యంతమైన తోటి నటులు
- ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురి నివాళులు
- కోట భౌతికకాయానికి చంద్రబాబు, పవన్ పుష్పాంజలి
- జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు
- కోటకు 9 నంది అవార్డులు.. 2015లో పద్మశ్రీ పురస్కారం

హైదరాబాద్, జులై 13 (వార్త వేదిక సూర్య): హాస్యమైనా.. హడలెత్తించే విలనీ అయినా.. భావోద్వేగమైనా.. భయపెట్టే డైలాగైనా.. పాత్ర ఏదైనా, మాండలికమేదైనా.. వెటకారం, కపటత్వం.. మంచితనం, మమకారం.. అన్నిటినీ అలవోకగా పలికించే విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు (83) ఇక లేరు! రంగస్థలంపై తన నటజీవితాన్ని ప్రారంభించిన ఆయన.. వెండితెరపై నాలుగున్నర దశాబ్దాలపాటు వెలిగి.. ఎనిమిది పదుల వయసులో జీవన రంగస్థలం నుంచి శాశ్వతంగా నిష్క్రమించారు! దాదాపు 750 సినిమాల్లో తనదైన నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన కోట.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఆదివారం తెల్లవారుజామున.. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు! కోట శ్రీనివాసరావుకు భార్య రుక్మిణి, కుమార్తెలు పావని, పల్లవి ఉన్నారు. ఆయన కుమారుడు కోట వెంకట ఆంజనేయ ప్రసాద్ కొన్నేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో.. పెద్ద మనవడు శ్రీనివాస్.. అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఫిలింనగర్‌లోని కోట నివాసం నుంచి అభిమానులు, కుటుంబసభ్యుల కన్నీటి వీడ్కోలు నడుమ అంతిమ యాత్ర ప్రారంభమైంది. సాయంత్రం 4.30 గంటల సమయంలో జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యకి్రయలు ముగిశాయి. అంత్యక్రియల్లో సినీనటులు అలీ, కోట శంకరరావు, మాదాల రవితో పాటు సినీ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

### కృష్ణమ్మ ఒడిలో పెరిగి.. కళామతల్లి సేవలో ఎదిగి

కోట శ్రీనివాసరావు 1942 జూలై 10వ తేదీన.. కృష్ణా జిల్లా కంకిపాడులో సీతారామాంజనేయులు, సుశీల దంపతులకు జన్మించారు. కంకిపాడు పరిసర ప్రాంతాల ప్రజలకు సీతారామాంజనేయులు ఓ గొప్ప వైద్యుడిగా తెలుసు. ఆయనకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారిలో రెండవ కుమారుడు కోట శ్రీనివాసరావు. కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో కోటచదువుకున్నారు. కళాశాలలో చదుకునే రోజుల్లోనే నాటకాలు వేసేవారు. అనంతరం కంకిపాడు బస్టాండ్ సమీపంలోని స్టేట్ బ్యాంకులో చేరి కొన్నాళ్లు ఉద్యోగం కూడా చేశారు. బ్యాంకు ఉద్యోగం చేస్తున్నా.. నటనపై ఆసక్తితో నాటకాలలో వేషాలు వేస్తూ ఉండేవారు. నిజానికి తాను కూడా తన తండ్రిలాగానే వైద్యుణ్ని కావాలనుకున్నానని.. కానీ, ప్రవేశ పరీక్షలో రెండు శాతం



మార్కులు తక్కువగా రావడంతో ఆ అవకాశాన్ని కోల్పోయి, మామూలు గ్రాడ్యుయేట్‌ని అయ్యానని చెప్పేవారాయన. ఈ క్రమంలోనే.. ఒకసారి హైదరాబాద్‌లో ఆయన తన బృందంతో 'ప్రాణం ఖరీదు' నాటిక వేస్తే.. ప్రముఖ దర్శకుడు క్రాంతి కుమార్ చూసి దాన్ని సినిమాగా తీయాలనుకున్నారు. ఆ సినిమాలో రావుగోపాలరావు వేసిన



పాత్ర.. స్టేజీ మీద కోట శ్రీనివాసరావే వేసేవారు. ఆ నాటిక స్ఫూర్తితో తీస్తున్న సినిమా కాబట్టి అందులోని పాత్రధారులందరికీ సినిమాలో కూడా చిన్నచిన్న పాత్రలు ఇవ్వాలని క్రాంతి కుమార్ అనుకున్నారు. అలా కోట ఆ సినిమాలో నాలుగైదు సీన్లున్న చిన్న పాత్ర చేశారు. ఆ తర్వాత.. తెలంగాణ ప్రాంతంలో బడుగుల జీవితాలపై యండమూరి వీరేంద్రనాథ్ రాసిన 'కుక్క' అనే నాటికను నటుడు నారాయణరావు సినిమాగా తీశారు. అందులో కోట 'దొర' పాత్ర వేశారు. 1982లో.. 'మీరైతే ఏం చేస్తారు?' అనే నాటికలో కోట నటన చూసిన దర్శకుడు టి.కృష్ణ ఆయనకు 'వందేమాతరం' సినిమాలో ఒక పాత్ర ఇచ్చారు. అలా చిన్నా చితకా వేషాలు వేస్తున్న కోట శ్రీనివాసరావు సిసలైన సత్తాను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది.. 'ప్రతిఘటన' సినిమా. అందులో మినిస్టర్ కాశయ్యగా తెలంగాణ యాసలో అదరగొట్టిన కోట బలమైన ముద్ర వేశారు. కైకాల సత్యనారాయణ, రావుగోపాలరావు, గిరిబాబు, గొల్లపూడి వంటి మేటి విలన్లు ఉన్న రోజులు కావడంతో ఆయనకు పెద్ద హీరోల సినిమాల్లో విలన్ పాత్రలు దొరికేవి కావు. అలా సాగిపోతున్న ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా వచ్చింది.. 'అహ నా పెళ్లంట' సినిమా. అందులో పిసినారి లక్ష్మీపతి పాత్రకు కోట శ్రీనివాసరావును దర్శకుడు జంధ్యాల ఏరికోరి ఎంచుకున్నారు. క్రమంగా.. అటు విలనీ, ఇటు కామెడీ.. మధ్యమధ్యలో కామెడీవిలనీ చేస్తూ కోట శ్రీనివాసరావు తనదైన ముద్ర వేశారు. ఒకటా రెండా.. వందలాది చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకుల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. ప్రతిఘటన హిందీ రీమేక్‌లో, సర్కార్ సినిమాలో అమితాబ్ బచ్చన్‌తో నటించి.. హిందీ ప్రేక్షకులకు కూడా ఆయన పరిచయమయ్యారు. 1999లో అనూహ్యంగా రాజకీయ రంగప్రవేశం చేసిన కోట.. బీజేపీ తరఫున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ప్రత్యర్థి ఐలాపురం వెంకయ్యపై 57వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. విజయవాడకు మొదటి ఫ్లైఓవర్‌గా నిలిచే అజిత్‌సింగ్ ఫ్లైఓవర్ నిర్మాణం ఆయన హయాంలోనే జరిగింది. 2004 తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చిరంజీవితోపాటే మొదలైన కోట సినీ కెరీర్.. ఆయన సోదరుడైన పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు'తో ముగియడం గమనార్హం.

### తరలి వచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు..

కోట శ్రీనివాస్ మరణంతో తెలుగు చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. ఆయన్ను చివరిసారి చూసి నివాళులర్పించేందుకు తారాలోకమంతా ఆయన ఇంటికి తరలివచ్చింది. పలువురు రాజకీయ ప్రముఖులు కూడా ఆయన ఇంటికి చేరుకుని పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్ర మోదీ.. కోట శ్రీనివాసరావు మృతి పట్ల 'ఎక్స్' వేదికగా సంతాపం తెలిపారు. ఆయన తన అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని.. సామాజిక సేవలో కూడా ముందుండేవారని, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు కోట ఇంటికి చేరుకుని ఆయనకు నివాళులర్పించారు.



# బోనమెత్తిన భాగ్యనగరం

### మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్

### హైదరాబాద్‌లో బోనాల శోభ.. భక్త జనసంద్రమైన లష్కర్

### గోల్కొండ కోటలో ఘనంగా 6వ బోనం

హైదరాబాద్,జులై 13 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు ఆదివారం బోనాల శోభతో కళకళలాడాయి. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో లష్కర్ బోనాల జాతర ఆదివారం ప్రారంభమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఉదయం 11.32 గంటలకు మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రేవంత్‌ను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించారు. అంతకుముందు తెల్లవారుజామున 4 గంటలకు మంత్రి పొన్నంప్రభాకర్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, శివసత్తులు, జోగినీలు.. బోనాలు, తొట్టెలు, ఒడి బియ్యం సమర్పిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, దానం నాగేందర్, చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, ముఠా గోపాల్, శ్రీగణేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజా రామయ్యార్, కలెక్టర్ దాసరి హరిచందన, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, ఉజ్జయినీ మహాకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.



అలాగే.. గోల్కొండ కోటలోని జగదాంబిక మహాకాళి అమ్మవారి ఆరో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేల సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలను, తొట్టెలను సమర్పించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో, శంభీపూర్‌లో, దుండిగల్‌లోని దుర్గాదేవి గుడిలో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ముషీరాబాద్‌లోని మహాకాళి ఆలయంలో మొదటి బోనం సమర్పించారు. తాళ్ల బస్తీలోని నల్లపోచమ్మ మహంకాళి దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి.

# నేటి నుంచే కొత్త రేషన్‌కార్డులు

### సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

### సాయంత్రం బహిరంగ సభలో ప్రసంగం

సూర్యాపేట, జులై 13 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో సోమవారం నుంచే కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం అక్కడే నిర్వహించనున్న బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ఈ మేరకు సీఎం పర్యటన, సభ కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రేషన్‌కార్డుల పంపిణీ, బహిరంగ సభ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ భేటీ అయి చర్చించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరుమలగిరిలోని సభా ప్రాంగణానికి చేరుకుంటారు. తొలుత కొత్త రేషన్‌కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సభలో ప్రసంగిస్తారు.



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగ సభకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. 11 చోట్ల పార్కింగ్‌ను సిద్ధం చేశారు. ఈ సభ కోసం కాంగ్రెస్ నేతలు భారీగా జన సమీకరణ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుతోపాటు మం త్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాల నుంచి కార్యకర్తలు, అభిమానులను తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిసింది.

రేవంత్ సీఎం హోదాలో తొలిసారి సూర్యాపేట జిల్లాకు, తుంగతుర్తి నియోజకవర్గానికి వస్తుండటంతో ఆ ప్రాంతానికి ప్రత్యేకంగా నిధులు, వరాలు ఏమైనా ఇస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తుంగతుర్తిలో జూనియర్ కళాశాలకు భవన నిర్మాణం, వెలుగుపల్లి రుద్రమ్మ చెరువు రిజర్వాయర్‌గా మార్పు, కాల్వలు నిర్మించి దేవాదుల నీటి సరఫరా, డిగ్రీ కళాశాల, ఫైర్‌స్టేషన్, బస్‌డిపో, 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# రోహిణి కళారూపిణీ

**హైదరాబాద్, జూలై 13(వార్తా వేదిక సూర్య):** యువతీ యువకులు పుస్తకాలతో కుస్తీ పడుతూ ర్యాంకులే లక్ష్యంగా చదువుతూ ఖాళీ సమయాన్ని సెల్ ఫోన్ లో కాలక్షేపం తో గడిపేస్తుంటారు.

అని అందరూ అనుకుంటూ ఉంటారు కానీ అలాంటి ఖాళీ సమయంలో టీవీ చూడడం, సెల్ఫోన్ చూడటం లాంటివి కాకుండా తన తల్లికి తోడుగా ఇంటి పనులలో సాయం చేయడం. తర్వాత తన కలానికి పని చెప్పి మనసుకు నచ్చిన చిత్రాలను గీస్తూ అదేవిధంగా పేపర్ సహాయంతో అనేక ఆకృతులను తయారు చేస్తూ తమ ఇంటి గోడలకు అలంకరిస్తూ ఇంటికి వచ్చే బంధు మిత్రులను హౌరా అనిపిస్తున్నారు రోహిణి.

సిద్దార్థ ఇనిస్టిట్యూట్ లో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న రోహిణి కళారూపిణి అంటూ ఆమె గీచిన చిత్రాలను చూసినవారు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి స్వీయ నియంత్రణతో కృషి చేస్తున్న వారిని గుర్తిస్తూ మరింత ప్రోత్సాహాన్ని అందించినట్లయితే నేటి తరానికి ఆదర్శంగా ఎందరో కళాకారులు నైపుణ్యం కలిగిన కళాకృతులు వెలికి వచ్చే అవకాశం ఉంది. అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు పోటీ తత్వం పెరగాలి

- పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు నగదు బహుమతి
- 2025-2026 విద్యా సంవత్సరంలో ప్రైవేటు/ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి లో మొదటి స్థానం వచ్చిన వారికి 25000, రెండవ స్థానానికి 15000, మూడో స్థానానికి 10000 వేల రూపాయలు నగదు బహుమతి పెంచుతాను
- కస్తూరిబా బాలికల విద్యాలయంలో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థినుల సమస్యకు వెంటనే పరిష్కారం
- తన సొంత డబ్బులతో గదుల నిర్మాణం, బాత్రూంల నిర్మాణం చేయిస్తానని హామీ
- తన వ్యక్తిగత ఇంజనీర్లకు ఫోన్ చేసి రేపటి నుండి పనులు మొదలుపెట్టాలని ఆదేశం
- హర్షం వ్యక్తం చేస్తూ పోటీలు పడి షేక్ హ్యాండ్ ఇచ్చిన విద్యార్థినులు



**చౌటుప్పల్, జూలై 13( వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినికి 15000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి 10000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థినికి 7500 రూపాయల నగదు బహుమతిని అందించి, శాలువాతో సన్మానించి మెమెంటో లు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందించారు.

నగదు బహుమతిని స్వయంగా అందజేయడానికి మర్రిగూడ కేజీబీవీకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిబ్బంది విద్యార్థులు ఘన స్వాగతం పలికారు... కేజీబీవీ అంతా కలియ తిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులలో అడిగి/ తెలుసుకున్నారు... విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉండడం సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేవని సిబ్బంది విద్యా ర్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు... వీటిలో ప్రధానమైనవి బాత్రూమ్స్ సమస్య, డార్మిటరీ హాల్స్ సమస్య.. విద్యార్థినులు పడుకోవడానికి సరిపడా రూములు లేవని ఒక్కో రూములో 60 మంది విద్యార్థినులు పడుకోవాల్సి వస్తుందని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు..

వెంటనే తన సొంత నిధులతో ఖాళీగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ పై నాలుగు రూములు నిర్మించి ఇస్తానని బాత్రూమ్స్ కూడా సరిపడా వెంటనే నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. తక్షణమే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి రేపటినుండే నిర్మాణ పనులు మొదలుకావాలని ఆయన ఆదేశించారు.

వంటశాలకు వెళ్లి వండిన భోజనాన్ని తనిఖీ చేసి సరిగ్గా వండుతున్నారా లేదా అని ఆరా తీశారు.. తరగతి గదులకు వెళ్లి డార్మెటరీ హాల్స్ ను పరిశీలించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూశారు... ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినుల తరగతి గది కి వెళ్లి...ప్రభుత్వ విద్యను కాపాడడానికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి పేద విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా ఉండడానికి తాను నగదు బహుమతిని అందిస్తున్నానని... ఈ సంవత్సరం పదవ తరగతి పఠించే విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు తాను ఇచ్చే నగదు బహుమతిని కూడా పెంచుతానన్నారు. పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 25 వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 15వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు అందజేస్తానన్నారు.. నేను కల్పించే ఈ ఆర్థిక ఆసరాతో మీరు పై చదువులు చదవడానికి తల్లిదండ్రుల పైన ఆధారపడాల్సిన అవసరం ఉండదని అన్నారు.

తమ సమస్యను విని వెంటనే పరిష్కరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వడానికి విద్యార్థినులు పోటీపడ్డారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి

### దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్




**భువనగిరి, జూలై 13( వార్తా వేదిక సూర్య):** హైద్రాబాద్ నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. బీజేవైఎం దుండగులు దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రం ప్రిన్స్ కార్నర్లో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలుచొని నిరసన తేలిపారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని, తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ సహాయ కార్యదర్శి లోకేష్ నాయకులు నవీన్ కోమల్ బన్నీ తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, జూలై13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బర్రె కిష్టయ్య ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిష్టయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం నాడు అండగా నిలిచారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి 5000 రూపాయల,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ 5000 రూ పాయలు, గోరుపల్లి సంతోష్ రెడ్డి 5000 రూపాయలు, అనాజీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన 5000రూపాయలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీకార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ , ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రసనపల్లి సందీప్ , బీసు శ్రావణ్, డెంకల నర్సయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, జూలై 13(వార్తా వేదిక సూర్య):** ఆదివారం నాడు పీఏపల్లి మండలంలోని భారతీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ శే,, చాటపర్తి రాంరెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మన ప్రియతమ నాయకులు పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో రుక్మారెడ్డి, చంద్రారెడ్డి, రాకేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘుమారెడ్డి, పందిరి రాజేష్ రెడ్డి, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ పార్థివా దేహానికి జోహార్లు

**నల్లగొండ,జూలై 13( వార్తా వేదిక సూర్య):** సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లెబోయిన లింగస్వామి తల్లి లక్ష్మమ్మ పార్థివా దేహానికి సిపిఎం నాయకులు పూలమాలంకరణ చేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు



నాగార్జున, జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు, కొండ వెంకన్న పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్,గోలి నరసింహ, మల్లెబోయిన లింగస్వామి,గుండాగోని అలివేలు, లక్సమ్మ,రమణ ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్లలో రిజర్వాయర్ సర్వే పనులు పరిశీలన

**తుర్కపల్లి, జూలై 13(వార్తా వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆదివారం రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఆర్. రూపులా మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు .సర్వే నీటితో మూడవరోజు



నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ లు అంజి మున్నీసా, అంబికా, లావణ్య, మధునాథ్, సర్వేయర్లు దేవా నాయక్, కనకయ్య ,శ్రీనివాస్, కాంట్రాక్టర్ గణేష్, ఆర్ ఐ జహంగీర్, ఎస్సై తక్యుద్దీన్ ,పోలీసులు పాల్గొన్నారు

## గంజాయి చాక్లెట్లు రవాణా చేస్తున్న

# ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**చౌటుప్పల్, జూలై 13(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్



తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో విజిబుల్ పోసింగ్ మరియు వాహనాల తనిఖీ లో భాగంగా చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను పోలీసులు గుర్తించి వారి బ్యాగులను తనిఖీ చేయగా బట్టల మధ్యలో 8 చాక్లెట్ ప్యాకెట్లను చూసి వాటిని ఏమిటి అని ప్రశ్నించగా వారు పోలీసులకు పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి గట్టిగా అడగడం తో వారు గంజాయి చాక్లెట్లు అని, తమ విహారం నుండి తీసుకువచ్చామని చెప్పగా వెంటనే పోలీసులు వారి దగ్గర ఉన్న చాక్లెట్ ప్యాకెట్లను, ఒక కీ ప్యాడ్ ఫోన్ ను స్వాధీన పరుచుకున్నారు. బీహార్ రాష్ట్రం లోని కాప్రా జిల్లాకు చెందిన నిందితులు సునీల్ రాయ్ (21), బిట్టు కుమార్ (20) లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని ఖండించిన గట్టు మొగలయ్య

**చౌటుప్పల్, జూలై 13( వార్తా వేదిక సూర్య):** బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ఆదివారం రోజున హైదరాబాదులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసు పై జరిగిన దాడిని ఖండిస్తూ, బీసీల రాజకీయ చైతన్యం కోసం ఉద్యమిస్తున్న వారిపై ఇలాంటి దాడులు, కొన్ని రాజకీయ పార్టీల వారు కుట్రపూరితంగా చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు సెక్యూరిటీ పెంచి, హాత్యయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది .



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మైలార్‌దేవ్‌పల్లిలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 13(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా జారిగాయి . నల్ల పోచమ్మ ఊరులోని పోచమ్మ దేవాలయం, బాబుల్ రెడ్డి నగర్‌లోని లక్ష్మీగూడెం ప్రాంతాల్లో జరిగిన అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ఘటాల ఊరేగింపులో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్, జూలై 13(వార్త వేదిక సూర్య): ఆషాఢ బోనాల సందర్భంగా ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 5 పలు ప్రాంతాల్లో గాంధీనగర్, దుర్గయ్య గార్డెన్ ముత్యా లమ్మ, నల్ల పోచమ్మ ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం అందు కున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక



అని, మహిళలందరూ అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పి స్తారని, భావితరాలు కూడా ఇదే సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని, దేవాలయాలకు ఆర్థిక సహాయం కూడా చేసి బోనాలను అత్యంత ఆనంద మయంగా నిర్వహించుకునేందుకు సహకరిస్తుందని, దీనికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు

## ప్రజలకు బోనాల శుభాకాంక్షలు

**- దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 13(వార్త వేదిక సూర్య): ఆషాడ బోనాల పండుగను పురస్కరించుకుని మైలార్‌దేవపల్లి డివిజన్‌లోని మైలార్‌దేవపల్లి మెయిన్ విలేజ్‌లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సంద



ర్భంగా ఆయన ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 13(వార్త వేదిక సూర్య):

ఆషాఢ బోనాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరియు మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ గార్లతో పాటు కలిసి సికింద్రాబాద్ మహంకాళీ అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం అందుకుని, తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించడం జరిగింది.



# హర్యానా గవర్నర్ చేతుల మీదుగా 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ



మైలర్‌దేవ్‌పల్లి, జూలై 13(వార్త వేదిక సూర్య): హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా 'ప్రజల కథే నా ఆత్మకథ' అనే పుస్తకాన్ని విడుదల చేయడం గర్వకారణమని అత్తాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా కౌన్సిల్ సభ్యులు సాబాధ విజయ్ కుమార్ అన్నారు. శంషాబాద్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరి జీవితంలో ఒడిదుడుకులు సహజం. వాటిని అధిగమించిన వారే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరు. క్రమశిక్షణతో కూడిన సమాజసేవ ద్వారా ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి రాంచంద్రారెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, కొత్త సోల్కర్ రెడ్డి, సాగర్ రాజు, బాత్కు శ్రీనివాస్ యాదవ్, ఎన్. జగన్, భవానీదాస్, గౌరిగే రాజు, విజయ్ రౌత్, పి. సాయికిరణ్, నర్సింహా రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు నూతన వేదిక బ్రైట్ వండర్ ట్యుటోరియల్స్

**1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు షురూ**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 13(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్, భావన ఋషి నగర్‌లోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో బ్రైట్ వండర్ ట్యుటోరియల్స్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులకు ఆధునిక బోధనా పద్ధతులతో, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సరస్వతి పూజలో భాగంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. పంతులు చేత సరస్వతి గీతం ఆలపింపజేసి విద్యార్థులతో విద్యాభ్యాసం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి, గోంత్యాల శ్రీనివాస్, మకం దివ్య, అంకం భార్గవి, ఇంజమూరి అశస్విత, హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ట్యూషన్ అనేది విద్యార్థులకు అదనపు విజ్ఞానాన్ని



అందించి, వారి సౌలభ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో తక్కువ గ్రహణశక్తిని పెంపొందించడానికి, తల్లిదండ్రుల ఒత్తిడిని తగ్గించడానికి, క్రమబద్ధమైన విద్యాబోధనకు ఇది ఉత్తమ వేదికఅని పేర్కొన్నారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ ట్యూషన్ కేంద్రంలో ఎస్ ఎస్ సి, సి బి ఎస్ ఈ, ఐ సి ఎస్ ఈ పాఠ్యప్రణాళి కలకు అనుగుణంగా గణితం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్లం వంటి ప్రధాన అంశాలపై నిపుణులైన ఉపాధ్యాయులు బోధిస్తారు. బ్రైట్ వండర్ ట్యుటోరియల్స్ ప్రత్యేకతలు నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం హోంవర్క్ సహాయం, ప్రత్యేక నోట్స్ & మార్గనిర్దే శనం, క్రమం తప్పకుండా హాజరు నమోదు పద్ధతి, ప్రతి నెలా పరీక్షలు, టెస్ట్ ప్యాటర్న్, తల్లిదండ్రులతో ప్రతినెలా సమావేశాలు మాసానికొక సృజనాత్మక కార్యాక్రమం అందుబాటు ధరల్లో ఫీజులు. ఇప్పటికే ఈ కేంద్రం ఆధ్వర్యంలో కంప్యూటర్ సమ్మర్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడిందని, అదే ఉత్సాహంతో రెగ్యులర్ ట్యూషన్ తరగతులు కూడా నడిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యని నిర్వాహకులు వెల్లడించారు. ట్యూషన్ క్లాసులు సోమవారం నుండి శనివారం వరకు, ప్రతి రోజు సాయంత్రం 6:00 గంటల నుంచి 8:00 గంటల వరకు జరుగుతాయి అన్నారు.

# ప్రజల విశ్వాసం బీఆర్‌ఎస్ పక్షాన

**రాజేంద్రనగర్ నుంచి బీజేపీ, కాంగ్రెస్‌కు గుడ్ బై**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 13(వార్త వేదిక సూర్య): దేశంలో బీజేపీ పాలన, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నడుపుతున్న పరిపాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నేపథ్యంలో, ప్రజల కోసం పని చేయాలనే సంకల్పంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. మైలార్దేవపల్లి డివిజన్ అధ్య క్షులు వెంకటేష్ నేతృత్వంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు తమ బలగాలతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్వయంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. "ప్రజల్లో వాస్తవ సమస్యలు పరిష్కరించాలన్న నిబద్ధత లేకుండా, కేవలం అధికారపు వంచనతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నడుస్తున్నాయి. కర్తవ్యబోధ కలిగిన నాయకత్వం బీఆర్ఎస్ లోనే ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దిశానిర్దేశంలోనే రాష్ట్రానికి మళ్ళీ స్థిరత్వం, అభివృద్ధి లభిస్తుంది" అని పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు. కార్తీక్ రెడ్డి నాయకత్వం ప్రజల మధ్య నిత్యం ఉండే నాయకుడిగా, సమస్యలకు వెంటనే స్పందించే యోధుడిగా నిలుస్తున్నదే ఈ చేరికలకు కారణం అని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాము యాదవ్ , యూత్ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ , గుప్తా ఎడ్ల కాడి సూర్యం గుమ్మడి



కుమార్, జి రాజు ఈశ్వర్ వెంకటేష్ జగదీష్ భగవాన్ దాస్ జగన్ సూపర్ శీను అశోక్ కుమార్ సందీప్ సునీల్ అరుణ రెడ్డి సరిత పార్టీలో చేరిన వారిలో (వడ్డెర బస్తి) ఆదర్శనగర్ రాములు శ్రీశైలం రాములు నిరంజన్ మల్లేష్ , తో పాటు వారి అనుచరుల బృందం పద్మశాలి పురానికి చెందిన కిరణ్ లక్ష్మణ్, క్రాంతి అనుచరుల బృందంస్థానిక మహిళ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బస్టాండ్ బయట ఆటోలు ఉండాలి : కోరుకుంటున్న ప్రజలు

చెన్నూర్, జూలై 13(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్ పెట్టగా, ఎక్కువగా మహిళలు బస్సు ప్రయాణం చేస్తున్నారు. అదే అవకాశం గా కొందరు ఆటో డ్రైవర్లు అవకాశంగా, తీసుకొని ఆరుగురుని కూర్చో పెట్టుకుంటుంన్నారు. దీనివల్ల మహిళలకి, చాలా ఇబ్బంది, అవుతుంది. అధికారులు స్పందించి, చెన్నూరు బస్టాండ్ లో ఆటో వారిని క్రమశిక్షణలో పెట్టాలని, జనాలు పోలీసు వారిని, కోరుకుంటుంన్నారు. వారు ప్రజలు ఎంత చెప్పిన వినటం లేదు, ఆర్టీసీ కంట్రోలర్ చెప్పిన వినటం లేదు, బస్సు రాగానే బస్సు దగ్గరికి ఆటోలు పెట్టుకొని, పోవడానికి దారి ఇవ్వడం లేదు. బైకులు ఆర్టీసీ వాళ్లు బైకుల స్టాండ్ నిర్ణయించిన, అందులో బైకులు పెట్టడం లేదు. బస్టాండ్ ముందర చెట్ల కింద పెట్టి ప్రయాణం చేస్తున్నారు. ఆటోలు



ఎక్కడైనా బస్టాండ్ లోపల ఆటో ఉండకూడదు. చెన్నూరు బస్టాండ్ లో ఉంటున్నాయి బస్సు దిగి బయటరోడ్డుకి వచ్చేంతవరకు వస్తావా గాంధీ చౌక్, పాత బస్టాండ్, అని ఆడవాళ్ళను వేధిస్తున్నారు. వాళ్ల మేము రాము అని చెప్పినా కూడా వాళ్ళను వెంబడిస్తున్నారు, ఒక్క ఆటోలో నలుగురే కూర్చోవాలి, కానీ ఆటో డ్రైవర్లు ఆరుగురిని కూర్చోబెడుతున్నారు. ముందర మహిళలను, కూర్చోబెట్టుకొని డ్రైవ్ చేస్తుంటే, వాళ్లకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఆటోలో ముందు కూర్చోబెట్టుకుని డ్రైవ్ చేస్తున్నారు. బస్టాండ్ ముందు బస్సులను రానీయకుండా ఆటోలో నిలిపివేస్తున్నారు. దీని గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, చెన్నూర్ ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా బస్టాండు బయట ఆటోలు ఉండాలని జనాలు కోరుకుంటున్నారు.

# కాస్మోపాలిటన్ కాలనీలో నూతన పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్, జూలై 13(వార్త వేదిక సూర్య): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటన్ కాలనీలో నూతనంగా నిర్మించిన పార్కును ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మాజీ కార్పోరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి.అనంతరం సుధీర్ రెడ్డి అట్టి పార్క్ ఆవరణలో దాదాపు అయిదు సంవత్సరాల క్రితం వారు మంజూరు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు పరీక్షించడం జరిగింది.

ఇప్పటికి చెక్కు చెదరకుండ ఉన్నాయని ప్రస్తుతం పార్కుల్లో నిర్మించే ఓపెన్ జిమ్ పరికరాలు నాసిరకంగా ఉంటూ కొన్ని రోజులకే విరిగిపోతున్నాయి అని అన్నారు. అనంతరం పక్కనే ఉన్న అసోసియేషన్ స్థలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ విశాలమైన స్థలంలో అప్పట్లోనే కమ్యూనిటి హాల్ మరియు ఆటస్థలం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది అని గుర్తు చేశారు. అలాగే రాబోయే తరాలను దృష్టికి పెట్టుకుని మాన్సూ రాబాద్ రోడ్డు వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,



భాస్కర్ రెడ్డి, భాస్కర్ యాదవ్ కాలనీవాసులు రుద్ర లక్ష్మీ నర్సింహా, శ్రీకాంత్, శ్రీనివాస్, సత్తయ్య, భాస్కర్, రమేష్, గోపాల్, జ్ఞానేశ్వర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌పిఎల్3 క్రికెట్ విజేతలకు ఒక లక్ష రూపాయలు అందజేత

**క్రీడలతో నూతన ఉత్తేజం**

**- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చెర్మెన్ మధుసూదన్ రెడ్డి**






షాబాద్, జూలై 13(వార్త వేదిక సూర్య): షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో A.M.R ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభినవ్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి తో కలిసి బహుమతులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య"రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చెర్మెన్ మధుసూదన్ రెడ్డి బహుమతులు అందజేశారు. .మొదటి బహుమతిగా కేకేఆర్ (కోల్కత్తా) టీం కి లక్ష రూపాయలు రెండవ బహుమతి ఢిల్లీ డీసీ 50 వేలు మూడవ బహుమయిగా CSK టీం లకు 25,000 నగదు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చేర్మెన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మాట్లాడుతూ. క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 22న జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ దారుల
# సన్నాహక గర్జనను విజయవంతం చేయండి

**- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**ఆత్మకూరు (ఎం), జూలై 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం ) మండలం పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వి.ఎచ్.పి.ఎస్ నాయకులు దండు గోపాల్, జానకి ల అధ్యక్షతన జరిగింది.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, వి.ఎచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని వారు మాట్లాడుతూ.. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న జనగామ జిల్లాలో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు.నూతనంగా వి.ఎచ్.పి.ఎస్, వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలోఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులు దండు గోపాల్ ముదిరాజ్, ఆంబోజు జానకి, దండు యాదగిరి ముదిరాజ్,సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి,కోడిత్యాల జనార్దన్ గుప్త,ఏలూరి సిద్దిరాములు,ఏనూగు లక్ష్మా రెడ్డి,వస్తుపుల సోమయ్య మాదిగ,జమ్ముల నర్సిరెడ్డి, మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చేనేత కార్మికునికి రుణమాఫీ వర్తింప చేయాలి

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్**




**మోత్కూరు, జులై 13 (వార్తా వేదిక సూర్య):** చేనేత వృత్తిదారుల పనులకై బ్యాంకుల నుండి అప్పు తీసుకున్న ప్రతి చేనేత కార్మికునికి రుణమాఫీ వర్తింప చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంనాడు ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ అధికారుల (ప్రోసిడింగ్ లెటర్) ఆదేశాలతో నూలు రంగులు ముడిసరుకుల కొనుగోలుకు చేనేత కార్మికులు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకున్నారని, అది కూడా నేరుగా ముడిసరుకుల దుకాణా దారులకే బ్యాంకుల నుండి డబ్బులు చెల్లించి, నూలు రంగులు ముడి సరుకులు కార్మికులకు ఇచ్చే విధంగా చేనేత అధికారులు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. చేనేత కార్మికుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం చేనేత రుణమాఫీకి హామీ ఇవ్వడంతో పాటు, బ్యాంకుల నుండి అర్హులైన వారి జాబితా ప్రకారం రుణమాఫీకి ముప్పై కోట్లు నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసిందని, కానీ ...అర్హులైన లిస్ట్ ప్రకారం కాకుండా, బ్యాంకు డాక్యూమెంట్ ఉంటేనే చేనేత కార్మికులకు రుణమాఫీ వర్తిస్తుందని చేనేత అధికారులు అంటున్నారని, బ్యాంకు అధికారులు మా వద్ద చాలా మంది డ్యాక్ మెంట్లు లేవని చెప్పడంతో చేనేత కార్మికులు ఆందోళనకు గురిఅవుతున్నారని వెంకట నర్సు ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి చేనేత కార్మికులను బలిచేయకుండా,తక్షణమే చేనేత పనులకు బ్యాంకుల నుండి తీసుకున్న అప్పులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫి చేనేత కార్మికులందరికీ వర్తించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు రుణమాఫీ పై చిక్కుముడి పెట్టి తన్నుకో.. గుద్దుకో అన్నట్లు గానే రుణమాఫీ ఉందన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన రుణమాఫీ బ్యాంకులలో చిక్కులు లేకుండా నేరుగా రుణమాఫీ వర్తింప చేయాలని, లేని పక్షంలో చేనేత కార్మికులను సమీకరించి,చేనేత జిల్లా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, జెల్ల సత్యనారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

## ఈనెల 23, 24 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం
# రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి



**మోత్కూరు, జులై 13 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు.

ఆదివారం నాడు మోత్కూరు పట్టణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను " ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలని, నిరుపేదలకు భూమి రాష్ట్ర ప్రభుత్వం పంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని ,నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుందని అంటే వ్యవసాయ కార్మిక సంఘమేనని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడిన నాటి నుంచి గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి, శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని ఆరోపించారు.. పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలు మోడీ ప్రభుత్వం నిరంతరం చేస్తుందని అన్నారు. ఈ కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ కొత్త జీవోలు తెచ్చి, కార్మికులకు పనిచేసిన వాటికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలు జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలం వెల్లదీస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి, మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామి పథకాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోబోయే పోరాటాల గురించి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చిస్తామని యాదగిరి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ , మండల కార్యదర్శి మెతుకు అంజయ్య , నాయకులు గుండు లక్ష్మి , కందుకూరి నర్సింహ్మ , తీగల సావిత్రి , లోడే యాదమ్మ , యండి. అబ్బాసు , కందుకూరి అంజమ్మ , మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని
# జయప్రదం చేయండి

**వలిగొండ, జులై 13 (వార్తా వేదిక సూర్య):** ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 3న హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం మండలం నుండి ఎరుకల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ఉండాడి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆవిర్భావ దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఎరుకల ప్రజలు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారని, ఎరుకల హక్కుల పోరాట సమితి ఎరుకల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలను ఆవిష్కరించిందని, ఐక్య ఉద్యమాలతో ఎరుకల హక్కులను సాధించడానికి ముందుకెళ్తున్నామని ఆయన అన్నారు. ఎరకల ప్రజలు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ రంగాలలో జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడానికి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసి తెగల సామాజిక ఉద్యమ చరిత్రలో మొదటిసారిగా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని, లక్షలాదిమంది ఎరుకల ప్రజలతో చలో అసెంబ్లీ కార్యక్రమాలను నిర్వహించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించలేదని, ఓట్లు వేసే యంత్రాలు గానే ఎరుకల ప్రజలను చూసిందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సామాజిక రాజకీయ విద్యా, ఉపాధి అవకాశాల్లో అన్యాయానికి వ్యతిరేకంగా ఆగస్టు 3న హైదరాబాదులో జరుగు ఆవిర్భావం సదస్సును ఎరుకల జాతి విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి బోలుగుల నరసింహ, మండల మహిళా అధ్యక్షురాలు బొలుగుల భాగ్య, ఉండాడి కృష్ణ, కుమారస్వామి, ఉండాడి సాయికుమార్, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్**

**భూదాన్ పోచంపల్లి జూలై 13 (వార్త వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలను ప్రజలకు వివరించాలని సూచించారు . పార్టీ గెలుపు కోసం కార్యకర్తలందరూ సైనికులను పనిచేయాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ , మండల కమిటీ అధ్యక్షుడుగా మేకల రవీందర్ రెడ్డి , జిల్లా నాయకులు గంజి బసవలింగం, మేకల చొక్కా రెడ్డి , గొ లనుకొండ ప్రభాకర్ , శ్రీకాంత్ భైరు వెంకటేష్, మల్లారెడ్డి, వారాల మల్లారెడ్డి , ఉపాధ్యక్షులుగా బోదాసు మల్లేష్, పొట్ట శివ , సుర్వి శ్రీనివాస్ , మేకల గీత, జనరల్ సెక్రటరీ ముద్దం హరీష్, గంగ దారి విజయ్, కార్యదర్శి భైరు కృష్ణ , మర్రిపాల మహేష్ , సందేని బాల నరసింహ , తదితరులు పాల్గొన్నారు.






## బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణం నర్సింహ్మా సన్మానించిన తెలుగు సంస్కృతి సాహితీ వేదిక ట్రస్ట్

**సంస్థాన్ నారాయణపురం,జులై 13 (వార్తా వేదిక సూర్య):** వరంగల్‌లో జరిగిన తెలుగు సంస్కృతి సాహితి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మాచవరం డాక్టర్ గౌరీ శంకర్ నేతృత్వంలో జాతీయ బుక్ ఆఫ్ రికార్డు గణం నర్సిం హ్మా గారికి ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా జాతీయస్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్క పేద విద్యార్థులను కళాకారులను ప్రోత్సహించినట్లయితే వారి యొక్క భవిష్యత్తు మంచి వెలుగునిస్తుంది కళాకారునికి కులాలు, మతాలు అటు రావు తనకున్న టాలెంట్ ద్వారా భవిష్యత్ తరానికి ఉప యోగపడతాది అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా వివిధ రకాల కళా ప్రదర్శన కండ్లకు కట్టినట్టుగా ప్రదర్శిం చడం చాలా ఆనందంగా కలిగింది పావని నరేష్ డ్యాన్స్ మాస్టర్ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ముందుకు సాగుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాన్ని చూసుకోగలుగుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎస్.ఐకి ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, జూలై 13 (వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు మండలానికి నూతనంగా వచ్చిన ఎస్.ఐ. కొంపల్లి సతీష్ ను ఆదివారం నాడు బి.ఆర్.ఎస్ నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్, బండ సునీల్ పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో
# వనభోజన కార్యక్రమం

**మోత్కూరు, జూలై 13 (వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి గ్రామం వద్ద ఆదివారం నాడు భాజపా పట్టణ ఉపాధ్యక్షురాలు మరాఠి విజయలక్ష్మి, అంజయ్య ఆధ్వర్యంలో వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో -కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరి శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షురాలు చాడ



మంజుల,%ఎ% సీనియర్ నాయకులు సజ్జన మనోహర్, కందుకూరు ప్రకాష్, జినుకల దశరథ భాజపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆలేరు మాజీ ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జులై 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే లు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,బూడిద బిక్ష మయ్యలను మర్యాద పూర్వ కంగా కలిసిన కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరి దీప్ రెడ్డి .అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



## వానలు రావాలని కక్కిరేణిలో వరద పాశం

**రామన్నపేట, జులై 13 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో వర్షాలు లేక పత్తి , వరి ఇతర పంటలు వేసుకోలేక వానలు రాక వ్యవసాయం చేసుకోలేక వరుణ దేవుని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఆదివారం గ్రామంలోని మహిళలు శివాలయంలోని నంది విగ్రహానికి నీళ్లు పోసి అనంతరం



గంగాదేవి గుడి వద్ద ప్రత్యేకమైన పూజలు ,బోనం పెట్టి , తీపి వంటలు చేసి బండమీద వరద పాశం పోసి పిల్లలచే నాకించారు.ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకంతో గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు.అనంతరం మహిళలు చుట్టు కాముడు వేస్తూ వరుణ దేవుడు , గంగమ్మ తల్లి పాటలు పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జక్కుల నరసింహ , మర్రి యాదయ్య , మాంద్ర ముత్యాలు , కన్నెబోయిన యాదయ్య , మహిళలు కేతమ్మ , జయమ్మ , అండాలు , పూలమ్మ , కలమ్మ , పద్మ , మల్లమ్మ , పారిజాత ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**భూదాన్ పోచంపల్లి, జులై 13 (వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని మాధవ నగర్ కాలనీలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయంగా మహిళలు



బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల విన్యాసాలు, పూనకాలతో భక్తుల డాన్సులు చేశారు. ఈ సందర్భంగా పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, నాయకులు భోగ భానుమతి విష్ణు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భోగ గణేష్, ఉపాధ్యక్షులు కోడి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కాన కోటి నాగులు, సహాయ కార్యదర్శి మోషం గోవర్ధన్, కోశాధికారి అందరికోటి వెంకటేష్,దేవాలయ అధ్యక్షుడు యంబ యాదగిరి, భోగ కుమార్, ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి అందేకోటి ధనరాజ్, సహాయ కార్యదర్శి పోట్టబర్తిని బాలరత్నం, సభ్యులు మూషం మహేష్, మిరియాల వెంకటేష్, గణేష్, కోటేశ్వర్, బోడ నారాయణ, గుండు గణేష్, బింగి సత్తయ్య అంది నాగేశ్వర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, జులై 13 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ( 2008 - 2010 బ్యాచ్ ) పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆది వారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన



విద్యభ్యాసం, బాల్యస్మృతులను గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన లెక్చరర్లను శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేపల్లి గోవర్ధన్, నల్ల వెంకటేష్ విద్యార్థులు మక్తాల నరసింహ, అనందాసు బాలకృష్ణ, తండ శ్రీశైలం,ఏర్వ విగ్నేష్, చేరాల లింగస్వామి, సీత శ్రవణ్, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి లింగస్వామి, ఏండి సాబేర్, బళ్లారి బిక్షపతి, రాము, మహేష్, ప్రసాద్ గుండు ప్రవీణ్, సంజు, భాను వడ్డేపల్లి సూర్య కుమారి, శ్రీలక్ష్మి,బొంగు కీర్తి, ఝాన్సీ, మాధవి, శ్రీలత, భార్గవి, అరుణ, కళ్యాణి, కవిత, నాగమణి, స్వాతి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.






# వరంగల్‌లో ఆటపాటలతో అల్లరించిన సంస్థాన్ విద్యార్థులు

**సంస్థాన్ నారాయణపురం, జులై 13 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ సంస్కృతి సాహితీ జాతీయ పురస్కర వారోత్సవాల సందర్భంగా వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి కార్యక్రమానికి సమస్త నారాయణపురం విద్యార్థులు కళా ప్రదర్శన ద్వారా తన యొక్క నైపుణ్యాన్ని కనబరిచారు భరతనాట్యం కూచిపూడి కోలాటం జానపద గేయాలతో ప్రతి ఒక్కరి ఉత్సాహంతో మైమరిపించారు అనంతరం తెలంగాణ సంస్కృతి సాహితీ వేదిక వ్యవస్థాపకులు గౌరీ శంకర్ నాయకత్వంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రశంస పత్రం ఫీల్డ్. అందించడం జరిగింది
మట్టిలో ఉన్న మాణిక్యాన్ని వెలుగు తీసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ రేవనపల్లి నరేష్ గారి ఆధ్వర్యంలో వివిధ రకాల కళా ప్రదర్శనలతో వరంగల్ జిల్లా పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు డ్యాన్స్ మాస్టర్స్ శివ పావని రేవనపల్లి నరేష్ గార్ల బృందం ఆటపాటలతో నిర్వహించడం జరిగింది ఈదులకంటి ఉన్విత అలిసేరు ఉజ్వల పోచంపల్లి రమ్యశ్రీ చిలివేరు అక్షయ చిలువేరు అలోక కల్లెట్ల భవ్య శ్రీ గొల్లూరి శివ సాయి ఈదులకంటి వర్షిత్ ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ బి రాములు గణం నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేతన్న భరోసా పథకంపై విధించిన కఠిన నిబంధనలను సవరించాలి

**మోత్కూరు, జులై 13 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత అభయాస్తం భాగంగా చేనేత భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిధులు రూపాయలు 48.8 కోట్లు విడుదల చేసినట్టు కానీ..ఈ పథకంలో చేనేత కార్మికులు కొనసాగాలంటే సంవత్సరానికి 10 రకాలుగా నియామ నిబంధనలు పెట్టారని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య ఆరోపించారు. ఆదివారం నాడు స్థానిక స్ఫూర్తి భవనంలో చేనేత కార్మికుల సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాస్టర్ వీవర్ పై 90 శాతం చేనేత కార్మికులు ఆధారపడి ఉత్పత్తి చేస్తున్నారని ఇటీవల కాలంలో మాస్టర్ వ్యావర్స్ వద్ద వస్త్రాల నిల్వ ఉండడం తో పాటు రంగు, రసాయనాలు నూలు ధరలు పెరగడం వలన చేనేత కార్మి కుడికి ప్రభుత్వం పనులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం పనులు ఇవ్వకపోవడంతో చేనేత కార్మికులకు పనిలేని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం నిబంధన ప్రకారం 10 రకాల వరకు వేయాలంటే చేనేత కార్మికులు పని ఒత్తిడి ఎక్కువైతుందని ప్రభుత్వం ఈనిబంధనలను సవరించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య ,చేనేత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు వంగరి రాములు రహీంఖాన్ పేట సొసైటీ అధ్యక్షుడు కొప్పుల సత్యనారాయణ ,చేనేత సహకార సంఘం



మేనేజర్ వేముల నర్సయ్య, స్థానిక నాయకులు.పెండెం రాజారాం, పోచం రాజు, రేగోటి యాదగిరి, వంగరి బాలరాజ్, చిందం చంద్రమౌళి ,వేముల దశరథ, పోచం సురేష్ ,వంగరి యాదగిరి తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా మజ్జిగ నరేష్

### ప్రధాన కార్యదర్శిగా తొండల అనిల్ కుమార్

**ఆత్మకూరు (ఎం), జులై 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండల కేంద్రం స్థానిక గ్రామ పంచాయతీ కళ్యాణ మండపం లో శివాజీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించగా మజ్జిగ నరేష్ ని అధ్యక్షులుగా,తొండల అనిల్ కుమార్ ని ప్రధాన కార్యదర్శి గా, గౌరవ అధ్యక్షులుగా కోరే మల్లేశం ,ఎండి అజీమొద్దీన్, ఉపాధ్యక్షులుగా మొల్గూరి రాజు, మల్ల క్రాంతి,సహాయ కార్యదర్శిగా కోరే అశోక్,ఎండి అహ్మద్, కోశాధి కారిగా లోడి మహేష్,సాంస్కృతిక కార్యదర్శి: నాతి వినయ్,క్రీడా కార్యదర్శి లుగా పంజాల మధు,ఎండి యూనిస్,కార్యవర్గ సభ్యులు గా మొగిలిపాక శ్యామ్, పంజాల రాజు, పంజాల వివేకానంద, ఎండి షఫీ, కదిరే శివ లను ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కోరే అయ్యాలం, దిగోజు శ్రీనివాస్ చారి, రాగటి సత్యనారాయణ, మొల్గూరి సత్యనారాయణ,మల్ల మల్లేశం, లోడి రవి, తవిటి వెంకటేశ్వర్లు, కోరే మల్లేశం, శ్రీను, సభ్యులు కదిరే నవీన్, పంజాల కాశి, లోడి నిఖిల్, యాస శ్రీకాంత్, నర్సి రెడ్డి, మరాఠి శివ, తదితరులు పాల్గొన్నారు.






# మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ సభ్యులకు సేవారత్న పురస్కారం

**మోత్కూరు, జూలై 13 (వార్త వేదిక సూర్య):** గత 6 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, ప్రజలకు ఏ రక్తం అవసరం ఉన్న తక్షణమే మాతృదేవో పితృదేవో సంస్థ సభ్యులు స్పందించి ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపట్టడం, అనాద పిల్లలకు నోట్ బుక్స్ అందించడంతోపాటు ఆర్థిక సాయం నిరు పేదలు ఆకాల మరణం పొందినట్లయితే 50 కేజీల బియ్యం అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల హైదరాబాద్ చెందిన షేరింగ్ సర్వింగ్ ఫౌండేషన్ ఆదివారం నాడు నిర్వహించినట్టువంటి ఆ సంస్థ 4 వార్షికోత్సవం సందర్భంగా మాతృదేవోభవ, పితృదేవోభవ సభ్యులకు సేవారత్నం, పురస్కారం అందజేశారని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురుమేటి నవీన్ తెలిపారు.




ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన చిన్నతనం నుంచి తల్లిదండ్రులు కోల్పోవడం పట్ల తనలాంటి పేద విద్యార్థులకు, ప్రజలకు తనశక్తి మేరకు సేవా కార్యక్రమాలు గత ఆరు సంవత్సరాలుగా అందిస్తున్నామని అన్నారు. మండలం లోని పాటిమట్ల గ్రామంలో తన ఇంటినే గ్రంథాలయం మార్చ టంతో పాటు ప్రజల అత్యవసర పరిస్థితులు ఉచిత అంబులెన్స్ సర్వీస్ కల్పిస్తున్నామన్నారు. తనతోపాటు తమ మాతృదేవో భవ పితృదేవోభవ సభ్యులు బాలెంల నరేష్, బాలెంల అరవింద్ లకు కూడా అవార్డు సేవా రత్న పురస్కారాలు అందజేశారని తెలిపారు. తమ సేవ కార్యక్రమాలను గుర్తించి అవార్డు, సేవ రత్నం పుర స్కారాలు అందించిన షేరింగ్, సర్వింగ్ ఫౌండేషన్ నిర్వాహకులకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ, జులై 13 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాల నెమరు వేసుకొని, తరగతి గదిలో జరిగిన చిలిపి చేష్టలను గుర్తుచేసుకునే ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి గురువులు భాషెట్టి కృష్ణమూర్తి, సింహయ్య, ఎల్లయ్య, చెన్నకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, చేగూరి మల్లేశం, బిక్షపతి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# వాహనాల ముమ్మరంగా తనిఖీ

**మోత్కూరు, జులై 13 (వార్త వేదిక సూర్య):** వాహనాలపై నిషేధిత వస్తువులు తరలించరాదని మోత్కూరు ఎస్.ఐ. కొంపల్లి సతీష్ అన్నారు. ఆది వారం నాడు స్థానిక శ్రీకాంత్ (చెరువుకట్ట) చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీని నిర్వహిం చారు. ఈ తనిఖీలలో భాగంగా ద్విచక్ర వాహనాలు, కారు లను ఆపి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

వాహనాల రిజిస్ట్రేషన్ , ఇన్సూరెన్స్, ,డ్రైవింగ్, లైసెన్స్ తదితర పత్రాల నిర్వహణపై పోలీస్ సిబ్బంది డ్రైవర్లను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.సతీష్ మాట్లాడుతూ వాహనా లలో ఎలాంటి నిషేధ వస్తువులు, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకెళ్లరాద న్నారు. హనుమనస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










# ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి వైద్య పరీక్షలు

### కంటి పరీక్షలకు 230 మంది ఎంపిక

### 129 మందిని కంటి పరీక్షలకు హైదరాబాద్ తరలింపు

**చౌటుప్పల్, జూలై 13(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ
ఇప్పటికే నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలతో 682 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేశామన్నారు



మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యతో బాధపడేవారు ఏ ఒక్కరు కూడా ఉండకూడదు అన్నారు పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆత్మీయ పలకరింపు ద.. వైద్య పరీక్షల అనంతరం భోజనం వడ్డించి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టి పంపించారు. ఆదివారం జరిగిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మర్రిగూడ మండల వ్యాప్తంగా 900 మందికి వైద్య పరీక్షలు వీరిలో 230 మంది కంటి ఆపరేషన్లకు గుర్తించామన్నారు వెంటనే 129 మందిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని శంకరా కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కి తరలించారు.. మిగిలిన 101 మందిని తర్వాత పంపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పులో ఇండ్లు, భూమి కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

**చెన్నూర్, జూలై 13(వార్త వేదిక సూర్య):** కోటపల్లి మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు, భూమి కోల్పోయిన వారికి, డబుల్ బెడ్ రూమ్ లు ఇవాళలని, ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, అలాగే మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ బిజెపి పార్టీ అధ్యక్షులు రఘునాథ్, ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ మరియు చెన్నూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమంధర్ రెడ్డి, ద్వారా తెలంగాణ బిజెపి లీగల్ సెల్ అడ్వకేట్ ఆంటోని రెడ్డికి, ఇండ్లకు సంబంధించిన పేపర్స్ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ లీగల్ మాట్లాడుతూ.. వీలైనంత తొందరలో ఫైల్ తయారు చేసి సంతకాల కొరకు పంపిస్తామని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల మాజీ మండల అధ్యక్షులు మంత్రి సురేఖ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండిస్తూ దోషులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి

### కేతావత్ బాబురాం నాయక్ డిమాండ్

**దేవరకొండ, జూలై 13( వార్తా వేదిక సూర్య):** తీన్మార్ మల్లన్న గారి పైన, ఆయన కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడిని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడైన కేతావత్ బాబురాం నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి వెనుక రాజకీయ కుట్రలే ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇది కేవలం ఒక వ్యక్తి పై దాడి కాదు ఇది బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలపై జరుగుతున్న చైతన్య దమనంగా పరిగణించాల్సిన ఘటన అని బాబురాం నాయక్ అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మల్లన్న లాంటి నాయకులపై దాడులు చేయడం అనేది ప్రజాస్వామ్యానికి చేసిన ద్రోహమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడికి పాల్పడిన గూండాలపై వెంటనే హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని, అలాగే ఈ దాడికి ప్రేరణ ఇచ్చిన నేతలపై కూడా చట్టపరమైన విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కేతావత్ బాబురాం నాయక్ గారు డిమాండ్ చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న డిమాండ్‌పై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా ఉండటం కూడా ఈ దాడుల వెనుక రాజకీయ మతలబు ఉన్నదనే అనుమానాలకు తావిస్తోంది అని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ దాడి నేపథ్యంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ కుల సంఘాలు కలసి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నాయని బాబురాం నాయక్ హెచ్చరించారు.



## నేడు నల్గొండకు మంద కృష్ణ మాదిగ రాక

### జిల్లా పెన్షన్ దారుల సదస్సు జయప్రదం చేయండి

**దేవరకొండ, జూలై 13(వార్తా వేదిక సూర్య):** మాదిగ రక్త బంధువు లందరికీ ఉద్యమ నమస్కారాలు , రేపు జూలై 14న నల్గొండ జిల్లా కేంద్రానికి , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి విచ్చేయుచున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ ఎం ఎస్ పి, ఎం వి ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు దేవరకొండ నియో జకవర్గంలో ఉన్నా మండల, గ్రామాల నుంచి వికలాంగులను, వితంతువులను, వయోవృద్ధులను, తీసుకు రావల సిందిగా విజ్ఞప్తి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న, చేయూత పెన్షన్ పెంపుదల చేయాలని, అన్నగారి డిమాండ్ , కాబట్టి పెద్ద ఎత్తున నల్గొండ కి తరలి రావాలని కోరుతున్నాను.



## పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి : సీఐటీయూ

**నల్లగొండ,జూలై 13( వార్తా వేదిక సూర్య):** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచుకోవాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికులకు ఇస్తున్న రేట్లు పె పెరగాల్సిన అవసరం ఉన్నది. ఆగస్టు 1నాటికి నూతన రేట్లు నిర్ణయించి అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతినెల 1వ తేదీ పనిబందు కచ్చితంగా అమలు జరపాలని, కార్మికులంతా పని వేళలు పాటించాలని, సభ్యత్వం కలిగిన పెయింటర్ కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి యూనియన్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని, పెయింటింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచడం కోసం యూనియన్ కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. యూనియన్ అధ్యక్షులు భీమనపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, యూనియన్ గౌరవ సలహాదారులు కత్తుల జగన్, కార్యదర్శి దుప్పలపల్లి శంకర్, కోశాధికారి బైరు నరసింహ, ఉపాధ్యక్షులు బుషిపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఎస్కే జానీ, ప్రచార కార్యదర్శి ఆకారం చరణ్ , సభ్యులు కత్తుల వెంకన్న, జంజరాల శేఖర్, జంగాల యాదగిరి, గాదరి నాగరాజు, కాశీమల్ల విజయ్, ఎడ్ల రాములు, జాకటి సతీష్, కత్తుల రాములు, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం రవీందర్ రావుని, గెల్వల్ రావుని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 13( వార్తా వేదిక సూర్య):** డిండి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన మాధవరం రవీందర్ రావు గారు, మాధవరం గెల్వల్ రావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నేడు



హైద్రాబాద్ లోని వారి నివాసాలకు వెళ్ళి మాధవరం రవీందర్ రావు ని,గెల్వల్ రావు గారిని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రమేష్, భరత్ కుమార్, చీమర్ల నాగేష్, దొంతినేని నాగేశ్వర్ రావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తాం..

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### మార్క్సిజం, లేనినిజం ద్వారానే పేదల బతుకులు మార్పు.

**చౌటుప్పల్, జూలై 13( వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తామని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు.
ఆదివారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని బి ఆర్ కె కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ మండల 7వ మహాసభ పిల్లి శంకర్, కడవేరి కౌసల్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం మహాసభను సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మార్క్సిజం లేనినిజం సిద్ధాంతం పునాదులపైన దోపిడి వ్యవస్థను కూలదోసే చైతన్యవంతమైన కార్మిక కర్షక ప్రజా పోరాటాలతోనే శ్రామిక రాజ్యం స్థాపన నిర్మిస్తామని అప్పుడే అసమానతలు లేని కొత్త సమాజంలో పేదల బతుకులు మారుతాయి అని అభిలాషించారు. కుల,మత, ధన,ప్రాంత ప్రాతిపదికన ప్రజల మధ్య వైరుధ్యాల సృష్టిస్తూ అడ్డదారుల్లో వక్ర పద్ధతుల్లో నేటి రాజకీయ వ్యవస్థ కొనసాగుతుందని



ఇలాంటి నీచ రాజకీయాల దేశానికి ప్రజాస్వామానికి పెను ప్రమాదకరమని అన్నారు. రాజకీయాల్లోకి యువత విద్యార్థులు నిస్వార్థంగా సేవలందించేందుకు ముందుకు రావాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమిత్ షా కమ్యూనిజని అంతం చేస్తామని విర్రవీగు తున్నారని కమ్యూనిజానికి అంతం లేదని దోపిడి కొనసాగినంత కాలం కమ్యూనిజం అజరామ రంగ ఉంటుందని అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేయడం సబబు కాదని, బూటకపు ఎన్కౌంటర్ అపాలని అన్నారు. ప్రభుత్వం మావోయిస్టుల



భౌతిక కాయాలను కూడా ఇవ్వడానికి కూడా వణుకుతుందంటేనే కమ్యూనిజం బలం ఏందో తెలుస్తుందని అన్నారు. బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ రాజకీయాలలో రోజుకో పార్టీ మారుతూ పూటకో పార్టీ కండువా కప్పుకుంటూ అధికార పదవులకై వెంపర్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు ఏ పార్టీలో ఎందరున్నారో లెక్క తేల్దామా అని సవాల్ విసిరారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజలలో మమేకమవుతూ ప్రజా పోరాటాలను నిర్మించాలని, ప్రజా సంఘాలను విస్తరించాలని పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా 2026 డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని అన్నారు.
సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని, స్థానిక పరిశ్రమలో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మల్కాపురం, కైతాపురం, దేవులమ్మ నాగారం, పీపల్ పహాడ్, తంగడపల్లి లక్కారం చౌటుప్ప చెరువులను కృష్ణ జలాలతో నింపాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీస్ రోడ్డు వెంటనే పూర్తి చేయాలని, మండలానికి బస్ డిపో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై విరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
ఈ మహాసభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్య



మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, నాయకులు ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, కొండూరు వెంకటేష్, ఉడుత రామలింగం, దాసరి అంజయ్య, ఎస్ ఏ రెహ్మాన్, దాసరి యాదయ్య, కుంటి పాపయ్య, సింగపంగా బుచ్చయ్య బోయిని యాదయ్య, రొండి నరసింహ, గడ్డం యాదయ్య, దాసరి కృష్ణ, గుండెబోయిన భాస్కర్, దాసరి మనోహర్, బద్దుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరనిలోటు

### నల్లగొండ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుందూరు రఘువీర్ రెడ్డి

**నల్లగొండ,జూలై 13( వార్తా వేదిక సూర్య):** ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల నల్లగొండ ఎంపీ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుందూరు రఘువీర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా రంగానికి అపూర్వ సేవలందించిన ప్రముఖ సినీనటుడు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతి ని కలిగించిం దన్నారు. కోట శ్రీనివాసరావు ఇకలేరు అన్న వార్త ఎంతో బాధాకరం. వివిధ భాషలలో 750కి పైగా చిత్రాల్లో నటించి,విలక్షణ నటనా ప్రతిభతో భారత సినీ పరిశ్రమలో తనకే ఓ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారనీ చెప్పారు. నటుడిగా మాత్రమే కాకుండా, ప్రజాసేవా రంగంలోనూ ఆయన చేపట్టిన కృషి ప్రశంసనీయం అన్నారు. కోట శ్రీనివాసరావు మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరనిలోటనీ,వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.





‘మేఘాలలో తేలి పొమ్మన్నది’ అంటూ బైక్ మీద రయ్‌మని దూసుకుపోతూ ఉంటే భలేగా ఉంటుంది కదూ! ఒంటరిగానో, దోస్తులతోనో లాంగ్ డ్రైవ్స్‌కు వెళ్ళడంలో ఉన్న సరదాయే వేరు. ఎంతో ఆహ్లాదం, కాస్తంత సాహసం కలగలిసిన బైక్ టూర్స్ కుర్రకారులో ఇప్పుడు లేటెస్ట్ ట్రెండ్. నచ్చిన చోట ఆగొచ్చు... రోడ్ సైడ్ ఫుడ్ ఎంజాయ్ చెయ్యొచ్చు... ప్రకృతిని ఆస్వాదించవచ్చు... మళ్ళీ గమ్యం వైపు ఉరకలెత్తొచ్చు. వీకెండ్స్‌లో ఎంజాయ్ చెయ్యడానికి వీలైన కొన్ని బైక్ టూర్స్ వివరాలిగో... మీరు బండి స్టార్ట్ చెయ్యడమే లేటు...



# రయ్ రయ్‌మంటూ!

## విశాఖ నుంచి అరకు

ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించ డానికి ఇంతకన్నా మంచి అవకాశం ఉండదు. ఒక్కొక్క ఋతువుకీ ఒక్కొక్క ప్రత్యేకతతో కనిపించే అరకు యాత్ర జీవితంలో ఒక గొప్ప అనుభూతిగా నిలిచిపోతుంది. ఆకుపచ్చటి లోయల పక్క నుంచీ, కొండల మధ్య దారుల్లోంచీ, తోటల మధ్యలోంచీ సాగే ఈ టూర్ కళ్ళ ముందు అద్భుతాల్ని ఆవిష్కరిస్తుంది.

**దూరం ఎంత?:** సుమారు 115 కిలోమీటర్లు

**ఎలా వెళ్ళాలి?:** విశాఖపట్నం నుంచి విజయనగరం జిల్లా కొత్తవలస, శృంగవరపుకోట మీదుగా

**ఎంత సమయం పడుతుంది?:** దాదాపు నాలుగు గంటలు

**ఏం చూడొచ్చు?:** తాటిపూడి రిజర్వాయర్, అనంతగిరి కాఫీ తోటలు, జలపాతాలు, బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, తైడా జింగిల్ బెల్

## బెంగుళూరు నుంచి ఊటీ

బెంగళూర్ గార్డెన్ సిటీ అయితే ఊటీని అచ్చంగా ఒక తోట అని చెప్పొచ్చు. ప్రశాంతంగా ఉండే దట్టమైన బండిపూర్ అడవులు, అటూ ఇటూ కళ్లు తిప్పుకోనివ్వని ప్రకృతి దృశ్యాలు బెంగళూరుఊటీ మధ్య మిమ్మల్ని ఆహ్వానిస్తాయి. టీ తోటలు, జలపాతాలు, మంచి నీటి కొలనులూ దారిలో దర్శనమిస్తాయి. అన్నట్టు దారంతా ఫుడ్ స్టాల్స్‌కు లోటుండదు.

**దూరం ఎంత?:** సుమారు 278 కిలోమీటర్లు

**ఎలా వెళ్ళాలి?:** మైసూర్, శ్రీరంగపట్టణం, నాగమండల మీదుగా

**ఎంత సమయం పడుతుంది?:** దాదాపు ఏడు గంటలు

**ఏం చూడొచ్చు?:** ఊటీ సౌందర్యం, చారిత్రక నగరాలైన మైసూరు, శ్రీరంగ పట్టణం, ముదుమలై నేషనల్ పార్క్

## హైదరాబాద్ నుంచి శ్రీశైలం

మెలికలు తిరుగుతున్న కొండల్లో పైపైకి వెళ్తూ, అడవి అందాల చక్కదనాల్ని కళ్లనిండా నింపుకోవాలంటే ‘చలో శ్రీశైలం’ అనాల్సిందే. డ్యామ్ అందాలు, పాతాళగంగ ఉరకలు, మార్గమధ్యంలో వన్య సౌందర్యం... ఇన్ని ప్రత్యేకతలకు ఫిదా కానివాళ్లెవరుంటారు? కాకపోతే, ఘాట్‌రోడ్డు ప్రతిరోజూ సాయంత్రం నుంచి పొద్దుటి వరకూ మూత పడుతుంది. కాబట్టి ఆ సమయాలకు అనుగుణంగా టూర్ ప్లాన్ చేసుకుంటే సరిపోతుంది.

**దూరం ఎంత?:** సుమారు 215 కిలోమీటర్లు

**ఎలా వెళ్ళాలి?:** కల్వకుర్తి, అచ్చంపేట, మల్లాపూర్, దోమలపెంట, సున్నిపెంట మీదుగా

**ఎంత సమయం పడుతుంది?:** దాదాపు అయిదు గంటలు

**ఏం చూడొచ్చు?:** శ్రీశైలం జలాశయం, మల్లికార్జునస్వామి ఆలయం, పాతాళగంగ, శ్రీశైల శిఖరం, చెంచులక్ష్మి ట్రైబల్ మ్యూజియం... మరెన్నో!

## చెన్నై నుంచి పుదుచ్చేరి

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి భారతదేశంలో ఫ్రెంచివారి పాలన ఆఖరి అవశేషాల్లో ఒకటి. ‘లిటిల్ ఫ్రాన్స్’గా పేరుపొందిన పుదుచ్చేరికి చెన్నై నుంచి బీచ్ రోడ్డులో వెళ్లడం గొప్ప అనుభూతి. కెమేరా తీసుకెళ్ళడం మరచిపోకండి. ఎందుకంటే దార్లో ఫోటోల్లో బంధించాల్సిన దృశ్యాలు చాలా ఉంటాయి. తీసుకున్నవాళ్ళకు తీసుకున్నంత!

**దూరం ఎంత?:** సుమారు 160 కిలోమీటర్లు

**ఎలా వెళ్ళాలి?:** మూడు మార్గాలున్నాయి. బీచ్ రోడ్డులోనైతే మహాబలిపురం మీదుగా ప్లాన్ చేసుకోవచ్చు. లేదంటే చెంగల్పట్టు, దిండివనం మీదుగా చేరుకోవచ్చు.

**ఎంత సమయం పడుతుంది?:** దాదాపు నాలుగు గంటలు

**ఏం చూడొచ్చు?:** అద్భుతమైన సముద్రతీర ప్రాంత సౌందర్యం, మహాబలిపురం, పుదుచ్చేరి ఆర్కిటెక్చర్, అరవిందాశ్రమం, కాల్పాక్కమ్‌లోని శాంద్రై డచ్ కోట, ఉప్పునీటి కయ్యలు

## ముంబై నుంచి గోవా

పశ్చిమ కనుమల సొగసుల్ని ఆ చివరినుంచీ ఈ చివరి వరకూ తనివితీరా చూడాలన్నా, సాగర తీరంలో జాలీజాలీగా సరదా చేసుకోవాలన్నా ముంబైగోవా ట్రిప్ మంచి ఆప్షన్. విశాలమైన రోడ్లు మొదలుకొని ఇరుకుగా ఉండే మలుపుల వరకూ... మంచి థ్రిల్ అందించే ప్రయాణం ఇది. పుణే హైవే ప్రయాణం బైక్ రైడర్స్‌కు ఒక మంచి అనుభవం.

**దూరం ఎంత?:** సుమారు 592 కిలోమీటర్లు

**ఎలా వెళ్ళాలి?:** పుణే, సతారా, కొల్హాపూర్, బెళగావిల మీదుగా

**ఎంత సమయం పడుతుంది?:** దాదాపు పదకొండు గంటలు

**ఏం చూడొచ్చు?:** గోవా బీచ్‌ల అందాలు, కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం, సతారా సమీపంలోని జలపాతాలు, పుణే నగరం.



### అతి పురాతన మసీదు

## చేరామన్ జుమా మసీదు

కేరళలోని త్రిచూర్ జిల్లా కొడుంగల్లూరు సమీపంలో ఉన్న చేరామన్ జుమా మసీదుకు ఒక ప్రత్యేకత ఉంది. భారత ఉపఖండంలో నిర్మితమైన మొట్టమొదటి మసీదు అది. మహమ్మద్ ప్రవక్త సజీవుడిగా ఉన్న కాలంలోనే ఇది నిర్మితం కావడం మరో విశేషం. ప్రపంచంలోని అతి పురాతన మసీదుల్లో ఇదొకటి.

**ఇదీ చరిత్ర:** కొండుంగల్లూరును చేర మహారాజు చేరామన్ పెరుమాళ్ పాలించేవాడు. ఒకసారి ఆయనకు కలలో చందమామ రెండుగా చీలిపోయిన




దృశ్యం కనిపించింది. ఈ సంగతి కొందరు అరబ్ వ్యాపారులకు ఆయన చెప్పగా, అది మహమ్మద్ ప్రవక్త ‘సందేశం’ అని వాళ్ళు పేర్కొన్నారు. దీనితో, ప్రవక్తను కలుసుకోవడానికి అతను మదీనా వెళ్ళాడు. అక్కడ ముస్లిం మతాన్ని స్వీకరించాడు. అక్కడి నుంచి తిరిగి వస్తూ, అనారోగ్యానికి గురై మరణించాడు. చనిపోయే ముందు, కొండుంగల్లూరులో మసీదు నిర్మించాలని కోరుతూ తన బంధువులకు ఆయన లేఖ రాశాడు. ఆయన కోరిక మేరకు ముస్లిం మత ప్రచారకుడు మాలిక్ ఇబాన్ దీనార్ పర్యవేక్షణలో క్రీస్తుశకం 629వ సంవత్సరంలో ఈ మసీదును ఏర్పాటు చేశారు. అప్పటి నుంచీ పలుసార్లు ఈ మసీదులో పునర్నిర్మాణ, పునర్నవీకరణ పనులు జరిగాయి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ మసీదును ముస్లిమేతరులు కూడా పెద్ద సంఖ్యలో సందర్శిస్తూ ఉంటారు. అంతేకాదు, తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు కూడా అక్కడ చేయిస్తారు.

**ఎలా వెళ్ళాలి?:** కేరళలోని కొచ్చీ (కొచ్చిన్) నగరానికి ముప్పై కిలోమీటర్ల దూరంలో కొడుంగల్లూరు, అక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలోని మెథాలా గ్రామంలో చేరామన్ మసీదు ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల నుంచి కొచ్చీకి రైళ్ళు ఉన్నాయి. విమానాశ్రయం కూడా ఉంది.

# బోధగయ చూద్దాం రండయా!

బౌద్ధమతాన్ని ఆరాధించే వాళ్లు అమితంగా ఇష్టపడే ప్రదేశం బోధగయ. బుద్ధునికి జ్ఞానోదయం అయిన ప్రదేశం ఇది. ప్రపంచమంతా బౌద్ధ పరిమళాలు వ్యాపించింది ఇక్కడి నుంచే! బీహార్ రాజధాని పాట్నాకు సమీపంలో ఉండే బోధగయను సందర్శిస్తే మానసిక ప్రశాంతతతో పాటు చారిత్రక ప్రదేశాలను చూసిన అనుభవం సొంతమవుతుంది ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన బోధగయ విశేషాలు...

### మహాబోధి టెంపుల్

ఇది ప్రధాన ఆలయం. ఈ ఆలయ ప్రాంగణం 12 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. 55 మీటర్ల ఎత్తైన ఆలయ గోపుర నిర్మాణం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇండియాలో ఉన్న పురాతన ఇటుక ఆలయాల్లో ఇదొకటి. ఆలయంలో బంగారు వర్ణంలో మెరిసిపోతున్న గౌతమ బుద్ధుని విగ్రహాన్ని చూడొచ్చు. ఆలయ ప్రాంగణంలో బౌద్ధ భిక్షువులు మంత్రోచ్చాటన చేస్తుండటాన్ని చూడొచ్చు. పర్యాటకులు ఎక్కువ సమయం ఇక్కడ గడపటాన్ని, ఫొటోలు తీయడాన్ని అనుమతించరు.

### బోధి వృక్షం

ఆలయ సముదాయంలో అతి ముఖ్యమైన ప్రదేశం ఇది. గౌతమ బుద్ధుడు ఈ చెట్టు కింద కూర్చుని ధ్యానం చేసేవాడు. పౌర్ణమి రోజు ధ్యానంలో ఉన్నప్పుడు జ్ఞానోదయం అయింది. అందుకే బుద్ధపూర్ణిమను పండుగలా చేసుకుంటాం. ఈ రావి చెట్టు చుట్టూ గోడను నిర్మించారు. పర్యాటకులు తప్పక సందర్శించి తీరాల్సిన ప్రదేశం ఇది.

### మెడిటేషన్ పార్క్

గౌతమ బుద్ధుని సన్నిధిలో ధ్యానం చేయాలనుకునే వారికి ఇది సరైన ప్రదేశం. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఈ పార్క్‌లో ధ్యానం చేసుకోవచ్చు. పచ్చని పచ్చికతో ఆకట్టుకునే ఈ పార్క్ ప్రశాంతంగా ఉంటుంది. ప్రవేశానికి సాధారణ ఛార్జీ వసూలు చేస్తారు.

### ముచలింద సరోవర్

మెడిటేషన్ పార్క్ దాటి వెళితే ఈ సరోవర్ కనిపిస్తుంది. బుద్ధుడు ఆరో వారం ధ్యానం ఇక్కడ చేశాడు. ఒకరోజు ధ్యానంలో ఉండగా కుండపోతగా వాన కురిసింది. అయినా బుద్ధుడు కదలకుండా ధ్యానం చేశాడట. అప్పుడు ఈ సరస్సులోని ముచలింద అనే పాము బుద్ధునిపై వర్షం పడకుండా తన పడగ పట్టిందట. సరస్సు మధ్యలో పాము పడగ నీడలో ధ్యాన ముద్రలో ఉన్న బుద్ధుని విగ్రహాన్ని ఇక్కడ చూడొచ్చు.

### బట్టర్ ల్యాంప్ హౌజ్

ఆలయ సముదాయానికి నైరుతి భాగంలో ఈ హౌజ్ ఉంటుంది. ఇక్కడ దీపాలను వెలిగించడం సంప్రదాయంగా వస్తోంది. బోధి వృక్షం కింద కూడా దీపాలు వెలిగించేవారు. అయితే వేడి వల్ల పవిత్ర వృక్షం దెబ్బతినే అవకాశం ఉండటంతో ల్యాంప్ హౌజ్‌లో మాత్రమే వెలిగించేందుకు అనుమతిస్తున్నారు. దీపాలు వెలిగించడం కోసం పర్యాటకులు ఇక్కడ డబ్బులు విరాళంగా అందించవచ్చు.

### అజపల నిగ్రోధ వృక్షం

అయిదో వారం బుద్ధుడు ఇక్కడ ధ్యానం చేశాడని చెబుతారు. ఆలయ సముదాయానికి ఈశాన్య ద్వారం సమీపంలో ఉంటుందీ వృక్షం. ఈ వృక్షం చుట్టూ బౌద్ధ భిక్షువులు కూర్చుని మంత్రోచ్చాటన చేస్తుంటారు.

### రత్నఘర

ఆలయ సముదాయానికి వాయవ్య భాగంలో ఉంటుంది. గోడలన్నీ పింక్ రంగులో ఉంటాయి. బుద్ధుడు నాలుగో వారంలో ఇక్కడ ధ్యానం చేశాడని విశ్వసిస్తారు. బోధగయ వెళ్లిన వారు తప్పక చూడాల్సిన ప్రదేశాలివి.

### ఎలా చేరుకోవాలి?

విమానంలో: బోధగయకు 17కి.మీ దూరంలో గయ ఎయిర్‌పోర్టు ఉంది. కోల్‌కతా నుంచి ఇక్కడికి విమాన సర్వీసులుంటాయి. అయితే చాలా తక్కువ. 135 కి.మీ దూరంలో పాట్నా ఎయిర్‌పోర్టు ఉంది. ఇక్కడికి అన్ని ప్రధాన నగరాల నుంచి విమాన సర్వీసులుంటాయి. పాట్నా నుంచి బస్సు లేక క్యాబ్‌లో మూడు గంటల ప్రయాణంలో బోధగయకు చేరుకోవచ్చు.

**రైలులో :** 13 కి.మీ దూరంలో గయ రైల్వే స్టేషన్ ఉంది. ప్రధాన నగరాల నుంచి ఇక్కడికి రైలు సర్వీసులున్నాయి. ఇక్కడి నుంచి క్యాబ్‌లో బోధగయకు చేరుకోవచ్చు.

**బస్సులో :** గయ నుంచి బోధగయకు బస్సు సర్వీసులుంటాయి. నలంద, పాట్నా, వారణాసి తదితర పట్టణాల నుంచి కూడా బస్సులు అందుబాటులో ఉంటాయి.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## టి.జి.పి.యు జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా సూరారం భాస్కర్ ఎన్నిక



**మోత్కూరు, జూలై 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన సూరారం భాస్కర్ ఆదివారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగులకు మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి, ప్రతినెల ఒకటి తేదిన గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మామిడాల నర్సింహులు, రాష్ట్ర జె.ఏ.సి.సభ్యులు పద్మారావు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు భాస్కర్ తెలిపారు.

## జిల్లా అసెంబ్లీ అధ్యక్షుడిగా దుర్గం మచ్చేందర్ యాదవ్

**భూదాన్ పోచంపల్లి, జులై 13 (వార్తా వేదిక సూర్య):** అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అసెంబ్లీ అధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామానికి చెందిన దుర్గం మచ్చేందర్ యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం



యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్‌లు నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మచ్చేందర్ యాదవ్ మాట్లా డుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.





# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్, జూలై 13( వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ మండలంలోని దండు మల్కా పురం పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో బోనాల మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు దేవాలయంలో బోనాల మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గురిజిల్లాలని ఆయన అన్నారు అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన కోరారు టిఆర్ఎస్ నాయకులు గిర్కాటి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పూసుకుంట ప్రభాకర్ రెడ్డికి స్వాగతం పలికారు అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సార్ వాళ్ళతో ఆయన సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు మరియు భక్తులు టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.









# విజయం అటా.. ఇటా..

**లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ పతాక స్థాయికి చేరింది. ఒక్కో బంతికి ఏం జరుగుతుందోనని ఊపిరి బిగపట్టి చూడాల్సిన పరిస్థితి.. భారత బౌలర్ల ప్రతాపానికి ఆతిథ్య ఇంగ్లండ్‌ను 200ల్లోపే కట్టడి చేశామనే ఆనందం క్రమేపీ ఆవిరవుతోంది. ఎందుకంటే.. ఛేదనలో గిల్ సేన కనీసం 60 పరుగులైనా చేయకముందే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇక చివరి రోజు సాధించాల్సిన 135 పరుగులే ఇప్పుడు కొండంత లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక భారమంతా రాహుల్, పంత్‌లపైనే..**

## స్పోర్ట్స్ | SPORTS



### స్వల్ప ఛేదనలో భారత్ తడబాటు..
### జైస్వాల్, కరణ్, గిల్ ఔట్
### భారత్ లక్ష్యం 193.. ప్రస్తుతం 58/4
### ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 192
### స్పిన్నర్ సుందర్‌కు నాలుగు వికెట్లు

**లండన్:** లార్డ్స్ మైదానంలో బ్యాటింగ్ అంత సులువు కాదని నాలుగో రోజూ నిరూపితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడిన మాదిరే.. టీమిండియా కూడా అదే బాటన నడుస్తోంది. పరుగులు సాధించడం కష్టంగా మారిన ఈ పిచ్‌పై భారత్ 193 పరుగుల ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది. కానీ పేసర్ కార్స్ (2/11) ధాటికి ఆదివారం ఆట ముగిసే సమయానికి భారత్ 17.4 ఓవర్లలో 4 వికెట్లకు 58 పరుగులు చేసింది. రాహుల్ (33 బ్యాటింగ్) క్రీజులో ఉండగా.. జట్టు ఇంకా 135 పరుగులు వెనుకంజలో ఉంది. దీంతో చివరి రోజు పంత్, నితీశ్, జడేజాల ఆటపైనే విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. స్టోక్స్, ఆర్చర్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 192 పరుగులకు ఆలౌటైంది. రూట్ (40), స్టోక్స్ (33) రాణించారు. స్పిన్నర్ సుందర్‌కు నాలుగు.. బుమ్రా, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.



**పేసర్ల తడాఖా:**

2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌కు భారత పేసర్లు పరీక్ష పెట్టారు. పిచ్‌పై అనూహ్య బౌన్స్‌ను ఉపయోగించుకుంటూ కట్టడి చేశారు. దీంతో తొలి గంటలోనే జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా నర్సరీ ఎండ్ నుంచి పేసర్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి డకెట్ (12), పోప్ (4)ల పనిబట్టాడు. సెషన్ ఐదో ఓవర్‌లోనే తను డకెట్‌ను అవుట్ చేయగా.. కాసేపటికి పోప్‌ను ఎల్బీగా వెనక్కిపంపాడు. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించినా.. సిరాజ్ ఒత్తిడి మేరకు గిల్ రివ్యూ కోరాడు. రీప్లే పరిశీలించిన థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రటించాడు. ఇక చక్కగా కుదురుకున్న ఓపెనర్ క్రాలే (22)ను నితీశ్ వెనక్కిపంపాడు. అయితే 50/3 స్కోరుతో కష్టాల్లో పడిన వేళ రూట్‌కు జత కలిసిన బ్రూక్ ఎదురుదాడికి దిగాడు. ఆకాశ్ ఓవర్‌లో తను 4,4,6తో 15 రన్స్ రాబట్టాడు. అయితే ఆకాశ్ ఫుల్ లెంగ్త్ డెలివరీని స్వీప్ షాట్ ఆడి బ్రూక్ బౌల్డయ్యాడు. ఆ తర్వాత మూడు ఓవర్లకే జట్టు 98/4 స్కోరుతో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

**సుందర్ మ్యాజిక్:**

రెండో సెషన్‌లో రూట్–స్టోక్స్ జోడీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసింది. పేసర్లు ఒత్తిడి పెంచినా వికెట్ తీయలేకపోయారు. దీంతో ఇద్దరూ క్రీజులో కుదురుకున్నారు. కెప్టెన్ గిల్ ఎట్టకేలకు 37వ ఓవర్ నుంచి స్పిన్నర్లను బరిలోకి దించాడు. సుందర్ పాత బంతితో మ్యాజిక్ చేస్తూ అత్యంత కీలకంగా మారిన ఈ జోడీకి బ్రేక్ వేశాడు. రూట్ స్వీప్ షాట్ ప్రయత్నంలో బౌల్డ్ కావడంతో ఐదో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పడింది. కాసేపటికే స్మిత్ (8)ను సైతం సుందర్ బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఈ సెషన్‌లో 77 పరుగులు చేయగలిగింది. ఇక ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ ఒక్కసారిగా తడబడింది. సుందర్ ఓవర్‌లో స్వీప్‌కు వెళ్లి స్టోక్స్ వెనుదిరిగాడు. ఇక బుమ్రా తన వరుస ఓవర్లలో కార్స్ (1), వోక్స్ (10)లను బౌల్డ్ చేయగా.. సుందర్ ఆఖరి వికెట్‌ను తీసి ప్రత్యర్థిని 200లోపే కట్టడి చేశాడు.

తడబాటుతో ఆరంభం: లక్ష్య ఛేదనలో భారత్ ఇన్నింగ్స్ సాఫీగా ఏమీ సాగలేదు. రెండో ఓవర్‌లోనే జైస్వాల్‌ను పేసర్ ఆర్చర్ డకౌట్ చేశాడు. ఈ దశలో రాహుల్‌కు జతగా కరుణ్ కాసేపు క్రీజులో నిలిచాడు. అటు రాహుల్ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరు పెంచాడు. కానీ మరో ఎండ్‌లో వికెట్ల పతనం సాగింది. పేసర్ కార్స్ తన వరుస ఓవర్లలో కరుణ్, గిల్ (6) వికెట్లను తీసి భారత్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక సెషన్ ఆఖరి ఓవర్‌లో ఆకాశ్ (1)ను బౌల్డ్ చేసిన స్టోక్స్ గట్టి ఝలకే ఇచ్చాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**